# ✻ లేఖ ✻

## “మరామ”

డియర్ శాస్త్రీ,

సంఘాన్ని దుష్టులు చదపురుగుల్లా నాశనం చేస్తున్నారు. విలువైన వస్తువుల్ని చదపురుగులు ఎలాగు నాశనం చేస్తున్నాయో, అలాగే సంఘంలో నీచులు అమాయకుల విలువైన జీవితాల్ని నాశనం చేస్తున్నారు. అదీకాకుండా వాళ్లు చెప్పేవి శ్రీరంగనీతులు చేసేది చెడ్డపనులు కూడాను. ఆ పనులే, ఆ మాటలే పాపిష్టి సంఘంలో అమాయకుల గొంతుల్ని కోస్తున్నాయి.

నిజంగా మొన్న మొన్నను జరిగిన సంఘటన నాకు ఆశ్చర్యం కల్గించింది. సమాజంలో ఇంత ఘోరం జరుగుతున్నదంటే నా కళ్ళారచూచి వూరుకోలేను. ముమ్మాటికి వూరుకోలేను. ఆ దుష్టపు వాతావరణాన్ని సంఘానికి తగల్నియ్యకుండా సంఘాన్ని వుద్ధరించాలని నా పట్టుదల.

ఇది మొన్న మొన్నను జరిగిన సంఘటన. నేనొక పత్రికలో ఒక కథ వ్రాశాను. అది నా మిత్రుడొకడు అంటే మా వూరి స్నేహితుడుచూచి చదివి సరిగా అర్థంచేసుకోలేక పిచ్చి గంతులు వేసి నేను నా తండ్రి మీద దూషణలతో వ్రాశానని సంఘంలో పుకారు పుట్టించి లోకంచేత నానామాటలనిపించి నా తండ్రికి నాకూ మధ్య వున్న ప్రేమ, బాంధవ్యాన్ని తెగిపోయేటట్టు చేశాడు. నిజంగా ఆ కథ సరిగా చదువక, సరిగా అర్థంచేసుకోక అతనిలా చెయ్యడం నాకేమాత్రం ఇష్టంలేదు. పోనీ అతనిలా చేసినంతమాత్రాన అతని కేమాత్రమైనా లాభించిందా? ఒకడు ఏడుస్తుంటే తను చూచి నవ్వాలనే రకం ''రావు''ది. ''రావు'' అంటే ఏమిటూ అనుకున్నా. అతన్ని గురించి నాకిప్పుడు తెలిసింది. ''సంఘం, సంఘం కూలిపోతోంది...నాశనమవుతోంది. వుద్ధరించాలి. నడుము కట్టండోయి నవయువకుల్లార'' అని వుద్రేకంతో కేకలువేసే రావు ...సంఘంలో చీడపురుగుల్ని ఏరివేయాలనే రావు...ఈనాడు తనే ఇలాటి పనులు చేస్తుంటే...ఏమనాలి!...

అమాయిక, విలువైన జీవితాలకు అకారణంగా ముప్పు తెప్పించి, వాళ్ళ జీవితాలను నాశనంచేస్తే అతని కేమైనావస్తుందనా!

నిజంగా నా తండ్రి నన్నెంతో చిన్నప్పట్నుంచీ కూడా గారాబంతో పెంచాడు. అలా పెంచి పోషించి, పెద్దవాణ్ణిగా చేసిన తండ్రినిగురించి నేనింతగా వ్రాసుకుంటానా? ...నీకదంతా తెలియకుండా వుంటుందా?

రావు చేసిన ఘోర కృత్యాలు చాలా వున్నాయి. రావు సంఘాన్ని గురించి పాటుపడుతున్నాడని నాకు తెలుసు. కాని, అతను చేసే పనులు చాలా అసహ్యం కల్పిస్తుండేవి. రాత్రింబవళ్లు సంఘం, సంఘం అని అరిచేవాడు. నిజంగా అతన్ని చూస్తే నాకు నవ్వు, విచారం కల్గుతుండేది. ఎందుకంటే, ఏ

సంఘంగురించి ఇంతగా పాటుపడుతున్నాడో రావు ఆ సంఘంలోనే అనేక ఘోర కృత్యాలు చేస్తుంటే నేను ఓర్వలేను. ఓర్వను కూడాను.

అజ్ఞానులైన ప్రజలు తమ విజ్ఞానంకోసం సభల్లో కడు శ్రద్ధతో వింటుంటే ఏదో అలజడి కల్పించి అనవసరంగా గల్లంతు చేసి గంతులు వేసేవాడు. ఏ రావైతే ప్రజల క్షేమాన్ని కోరేవాడో, ఆ రావే ఆ ప్రజలకు బాధలు కల్గిస్తుండేవాడు. సభలు అతనికి నచ్చవు. ఎందుకూ! తన భావాలు వేరు; ప్రజల భావాలు వేరు. అంచేత ఎలాగైనా సరే దానికి భంగం కల్గించాలి. అలాంటి ఆశయాల్తో నా ప్రియమిత్రుడు రావు సంఘంలో నడుస్తున్నాడంటే అతనికి తలఒగ్గేది కాని అతన్ని తిట్టేది కాదు.

సంఘం ఈనాడిలావుంది. మంచివాడ్ని చెడ్డవాడంటే "వూ" అంటుంది. చెడ్డవాణ్ణి మంచివాడంటే "వూ" అంటుంది, అన్నింటికీ "వూ" అంటుంది. కాని నగ్నసత్యం తెలియని సంఘం ఈ నాడిలా అధోగతికి పాలవుతుండని ఏ మహానుభావుడైనా వుద్ధరించటానికి బయల్దేరలేదా?...

అటువంటి నీచ భావాల్తో కూడుకొన్న రావుల్ని నేను సహించలేను. సహించను. అలాంటి దుష్టశక్తుల్ని, చీడపురుగుల్ని సంఘంనుండి తరిమెయ్యాలని నా పట్టుదల. ఈ నా సాహస కార్యంలో తప్పకుండా నాతో నేకీభవిస్తూ పూర్తి సహకారమిస్తావని ఆశిస్తూ నీజవాబుకోసం ఎదురుచూస్తుంటా

---

## మీటనొక్కితేనే పాలిచ్చే ఆవు

అమెరికాలో పిల్లలు ఆడుకొనే ఆట వస్తువులు తయారుచేసే కంపెనీలో న్యూయార్కు నగరంలో జరుగుతున్న వస్తు ప్రదర్శనకు పొంగుదగ్గర ఒక సీసాను అమర్చి మీటనొక్కితే పాలిచ్చే ఆవును, ఎలెక్ట్రిక్ కర్ర అమర్చబడి, 'కీ' ఇస్తే గదిఅంతా గంతులువేసే ఏనుగుబంటిని, 'ఫైర్' అని కేకవేస్తే సరి రణగొణ ధ్వనులుచేస్తు వీధిగుండా నడిచే ఫైర్ ఇంజన్ మొదలైనవి, పంపించారుట. పెట్రోలు సహాయంతో 2,000 అడుగుల ఎత్తున ఎగిరి, నిరపాయంగా ఎక్కడపడితే అక్కడ దిగగల ఆట విమానాన్ని కూడా ఒక కంపెనీ తయారు చేసిందట.




ఒరిజినల్ "వీల్" మార్కు

"చెన్నీస్ వజ్రాలు"

ప్రొప్రైటర్ :

చెన్ని రాధాకృష్ణన్

పెద్దబజారు, : : తిరుచినాపల్లి.